క్లుప్తంగా

రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ

మద్దిపాడు: మండలంలోని రైతులకు 40 శాతం రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్ తెలిపారు. మండలంలోని కాకర్ల, చిమట పంచాయతీ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఏఓ మాట్లాడుతూ.. ప్రస్తుతం రబీ సీజన్‌లో శనగ పంట సాగు చేసే రైతులు దగ్గరలోని ఆర్బీకేలో వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. జేజీ-11 రకం శనగ విత్తనాలు కేజీ రూ.81 కాగా రాయితీపోను రూ.48.60ను రైతులు చెల్లించాలన్నారు. అలాగే పీఎం కిసాన్ నగదు పొందేందుకు రైతులు తమ బ్యాంక్ ఎకౌంట్‌ను ఎన్‌పీసీఐకి అనుసంధానం చేయించుకోవాలని సూచించారు.

డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించిన చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న డయాలసిస్ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ డయాలసిస్ బాధితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కేర్ ఇండియా డైరక్టర్ బాబి జాన్, ఆస్పత్రి సూపరిండెంట్ ఎస్‌డీ అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికట్టాలి



బాలికలకు అన్నం వడ్డిస్తున్న పద్మావతి

జరుగుమల్లి: బాల్య వివాహాలు నిరోధించాలని, యుక్త వయసులో ఉన్న బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని ఏపీ బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి పేర్కొన్నారు. జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని ఫిర్యాదుల బాక్సు, డిజిటల్ తరగతి గదిని పరిశీలించారు. ఆర్‌ఓ ప్లాంట్ నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. బాలికలు పాఠశాలకు ఎందుకు గైర్హాజరవుతున్నారో విచారించాలని హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావుకు సూచించారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు దగ్గుమాటి శంకరరెడ్డి పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు



బోర్ వెల్స్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: శివారు కాలనీల్లోని నీటి సమస్య పరిష్కారానికి కేర్ ఇండియా సంస్థ తోడ్పాటునివ్వడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని గార్లపేట రోడ్డులోని బీసీ కాలనీ, శివనగర్ కాలనీ, శంఖవరంలో కేర్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతి పంపులు మంగళవారం చైర్మన్ ప్రారంభించారు. ఈ దర్భంగా చైర్మన్ గఫార్ ట్లాడుతూ ప్రజల దాహార్తీ తీర్చడంలో కేర్ ఇండియా సంస్థ సేవా రతిని కొనియడారు. కేర్ ఇండియా సంస్థ డైరక్టర్ బాబీ జాన్, ప్రతినిధులు జ్ఞాన శేఖర్, అమర్ కుమార్, రబ్బుని, నవకుమార్ పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి



కనిగిరిలో రన్ ఫర్ యూనిటీ ర్యాలీ



పామూరులో ర్యాలీ నిర్వహిస్తున్న పామూరు కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు

పామూరు: భారతరత్న, మాజీ ఉప ప్రధాని దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కేజీబీవీలో విద్యాలయం ప్రిన్సిపాల్ కటకం సజన అధ్యక్షతన ప్రధాన వీధుల్లో ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయోద్యమంలో, స్వాతంత్ర్యానంతరం సంస్థానాలను సైనిక చర్యతో 550 పైగా సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. ముందుగా పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి పటేల్ పోరాట పటిమను విద్యార్థులకు వివరించారు. పలు పాఠశాలల విద్యార్థులు ఐక్యతార్యాలీ నిర్వహించారు. కేజీబీవీ విద్యాలయం పీడీ వై.సుజాత, ఏఓ వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): భారతరత్న, మాజీ ఉప ప్రధాని దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు మంగళవారం మండలంలోని తిమ్మరాజుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం డి.చెన్నకేశవులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నుంచి గ్రామంలో విద్యార్థులు ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

కనిగిరి రూరల్: సర్దార్ వల్లభాయ్ పటేల్, పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు రన్ ఫర్ యూనిటీ పరుగుల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కనిగిరి, హెచ్‌ఎంపాడు ఎస్సైలు మాధవరావు, శివ నాగరాజులు మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యమత్యం కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని కొనియాడారు. ఖోఖో సంఘ జిల్లా కార్యదర్శి బి.శివిశ్వనాథరెడ్డి, పీడీలు శ్రీనివాసులరెడ్డి, శ్రీదేవి, పల్లా కోటి రత్నం, గురుప్రసాద్, జాన్ పాల్గొన్నారు.

కోదండరామస్వామి ఆలయ భూములకు వేలం

● రూ.1.21 లక్షల ఆదాయం



వేలం నిర్వహిస్తున్న దేవదాయశాఖ అధికారులు

సింగరాయకొండ: మండలంలోని ఊళ్లపాలెం పంచాయతీలో కోదండరామస్వామి దేవస్థానం ఆలయ భూములకు సంబంధించి 9.79 ఎకరాలకు మంగళవారం వేలం నిర్వహించగా 1.21 లక్షల రూపాయల ఆదాయం వచ్చినట్లు కందుకూరు దేవదాయ ఇన్‌స్పెక్టర్ సత్యన్నారాయణ తెలిపారు. పాకల రెవెన్యూకు సంబంధించి 3.30 ఎకరాలకు రూ.51 వేలు, పెళ్లూరు పంచాయతీలోని 6.49 ఎకరాలకు రూ.70 వేలు ఆదాయం వచ్చిందని వివరించారు. కాగా కొత్తపట్నం మండలం అల్లూరు భూములకు సంబంధించి స్పష్టత లేకపోవడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేలంలో దేవదాయశాఖ అధికారులు ఆళ్ల సాంబశివరావు, డి.వరదారెడ్డి, పి.సందీప్‌కృష్ణ, కేవీ సుబ్రహ్మణ్యం, జూనియర్ అసిస్టెంట్ టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ హరిబాబుకి సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ఆర్డీఓ

హనుమంతునిపాడు: స్వచ్ఛందంగా పదవి విరమణ చేస్తున్న హనుమంతునిపాడు తహసీల్దార్ శిరిగిరి హరిబాబుని కనిగిరి డివిజన్ ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ మంగళవారం ఘనంగా సన్మానించారు. స్వచ్ఛంద పదవి విరమణ చేస్తున్న తహసీల్దార్‌కు వీడ్కోల సభను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కనిగిరి డివిజన్ ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీఓ కె.లలిత, ఏఓ క్రిష్టారావు, సీఎస్‌పురం తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరా, సర్వేయర్ కె.రమణయ్య, ఏడీ కె. వెంకటరమణ, ఏఓ గోపీక్రిష్ణలు ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలి



వలంటీర్‌కు నియామక పత్రం అందిస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

మద్దిపాడు: గ్రామ వలంటీర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి సూచించారు. నూతనంగా నియమితులైన 8 మంది వలంటీర్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నియామకపత్రాలు అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సంక్షేమ ఫలాలు అందే విధంగా వలంటీర్లు కృషి చేయాలన్నారు. వలంటీర్ల వద్ద తమ పరిధిలోని 50 ఇళ్ల వివరాలు సేకరించి, నిస్వార్థంగా సంక్షేమ పథకాలు అందించాలన్నారు. కార్యక్రమంలో బోద రమణారెడ్డి, బీవీ భాస్కర్‌రెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు మాదిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

కనిగిరి రూరల్: కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడేదే ఏఐటీయూసి అని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసీన్ అన్నారు. ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక షాదీఖానాలో ఏఐటీయూసి నియోజకవర్గ అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయన్నారు. ఏఐటీయూసీ, సీపీఐ, ఏఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా, రాష్ట్ర నాయకులు వై రవీంద్రబాబు, సయ్యద్ మౌలాలి, ఆర్ రామకృష్ణా, వజ్రాల సుబ్బారావు, పందిటి మోహన్, పాలపర్తి మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే బ్యాంకుల ద్వారా లబ్ధి పొందండి



విద్యార్థులకు బ్యాంక్ సేవలను వివరిస్తున్న ఏపీజీబీ మేనేజర్ జె.శ్రీనివాసరావు

సింగరాయకొండ: ప్రతి విద్యార్థి ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి అనేక సేవలు పొందవచ్చని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ జె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, నాబార్డు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకు ద్వారా ఏవిధంగా లబ్ధి పొందవచ్చో కళాజాత బృందం సభ్యులు ప్రదర్శన ఇచ్చారు. హెచ్‌ఎం కె.శ్రీనివాసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలి



మిరప నారును పరిశీలిస్తున్న ఆత్మ పీడీ అన్నపూర్ణ

కొండపి(సింగరాయకొండ): రైతులు సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించాలని జిల్లా వనరుల కేంద్రం ముఖ్య అధికారి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ కె.అన్నపూర్ణ రైతులకు సూచించారు. కొండపి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-1 రైతు భరోసా కేంద్రం పరిధిలోని మిరప, వరి, పొగాకు పంటలను మంగళవారం ఆమె పరిశీలించారు. పొగాకులో లద్దె పురుగును అదుపు చేయడానికి ఆముదం పంటను చేను చుట్టూ వేయాలని, మిరపలో తెల్లదోమ, తామర పురుగులను సమర్థవంతంగా నివారించుటకు పసుపు, నీలం రంగు జిగురు అట్టలను ఎకరాకు 20 చొప్పున పెట్టాలని తెగుళ్ల నివారణకు వాడే పురుగు మందులో వేప నూనె కలిపి తప్పనిసరిగా పంటపై పిచికారీ చేయాలని సూచించారు. వరిలో ఆకుచుట్టు పురుగు నివారణకు ఎసిఫేట్, క్లోరోఫైరిఫాస్ మందులో వేపనూనె కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. గట్ల మీద, మొక్కల సాళ్ల మధ్యలో కలుపు మొక్కలు తొలగించాలన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ టివి వెంకట నారాయణ, రైతులు ఆరికట్ల సాంబశివరావు,వేమవరపు శ్రీనివాసరావు,కళ్లగుంట ఆంజనేయులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

● వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు



మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: డ్వాక్రా సంఘాల్లోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల సమావేశంలో వరికూటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వ్యాపారాల నిర్వహణలకు విరివిగా రుణాలు మంజూరు చేయిస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, వెలుగు కొండపి ఏరియా కోఆర్డినేటర్ పి.సనిత, ఏపీఎం హనుమంతురావు, వెలుగు సీసీలు, వీఓఎలు, పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణలపై దృష్టి సారించండి

● ఈఆర్‌ఓ నారదముని



సమీక్ష నిర్వహిస్తున్న ఈఆర్‌ఓ నారదముని

కొండపి(సింగరాయకొండ): కొండపి నియోజకవర్గ నూతన ముసాయిదా ఓటరు జాబితాపై బీఎల్‌ఓలు దృష్టి సారించి నిర్దిష్టమైన తుది జాబితా తయారీకి కృషి చేయాలని ఈఆర్‌ఓ నారదముని ఆదేశించారు. కొండపి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ముసాయిదా ఓటరు జాబితా రెవెన్యూ అధికారులు, రాజకీయ పార్టీల నేతలతో నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈఆర్‌ఓ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని బీఎల్‌ఓల వద్ద ఓటరు ముసాయిదా జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, ప్రతి ఓటరు సరి చూసుకోవాలని చెప్పారు. అలాగే జాబితాలో ఇంటి నంబరు సున్నా, పేర్లు తప్పులు ఉన్నవి 2,205 మందిని గుర్తించామని వీరందరికి ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసి సవరణలు చేయాలని సూచించారు. జరుగుమల్లి మండలంలో 100 సంవత్సరాలు పైబడిన వారు ఇద్దరు ఉన్నారని వారిని మాత్రం సర్వే చేయలేదని, మరణించినట్లు సర్వేలో తేలితే ఫారం-7 ద్వారా వారి పేర్లు తొలగించాలన్నారు. జాబితాలో సవరణల కోసం డిసెంబరు 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

3న కృష్ణాజలాల పునఃపంపిణీపై జిల్లా సదస్సు

పామూరు: మార్కాపురంలో ఈ నెల 3న కృష్ణాజలాల పునర్ పంపిణీపై జరగనున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి అన్నారు. స్థానిక గుజ్జుల యల్లమందారెడ్డి భవన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కృష్ణాజలాల పునఃపంపిణీ జిల్లా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. కేంద్ర వైఖరితో ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్టుకు తీవ్రనష్టం జరుగుతుందని ఈప్రాజెక్టుకు నికరజలాల సమస్య పరిష్కారం కాదన్నారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, పార్టీ మండల అధ్యక్షుడు పోతల ప్రభాకర్, రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.